నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MAMIDI HARSHITHA R/o. H.No. 5-59/1, Street Pochammawada, Medipalli Village & Mandal, Jagityal Dist, TS have Changed My Minor Daughter Name' From MAMIDI MANUSRI to MAMIDI DEEPTHI SRI D/o.MAMIDI RAJU
NT-318349

★I, AMBARI NAGAIAH S/o. AMBARI GANGARAJAM R/o. 5-4, Allipur Raikal Mandal Jagityal TS Changed My Name As AMBARI NAGANNA S/o. AMBARI GANGARAJAM
NT-318349

★I, GODIKE NARESH S/o. GODIKE HUSSEN R/o. H.No.2-4-130, Street Subash Road, Korutla Town & Mandal Jagityal Dist TS Changed My Name As GODIKE VIJAY S/o. GODIKE HUSSEN
NT-318349

★I, KOTTOORI SREENIVAS, S/o. RAMULU, R/o. 2-10-379, Jyothi nagar, Karimnagar, TS, Have changed my name as KOTHURI SRINIVAS, S/o. RAMULU
NT-318349

★I, GARNIMETTA ANUPAMA, R/o. H.No. 3-6-190/1, Adarsha Nagar, Near Govt High School Karimnagar TS. have Changed My Name As MULAKALEDU GIRIYAPPA ANUPAMA
NT-318349

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# దత్తత పల్లెల సంబురం

- నాడు ఉద్యమ సారథి కేసీఆర్‌కు అండగా నిలిచిన రామన్నపల్లె, దేశాయిపల్లె
- కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత గ్రామాల దత్తత
- అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి
- సీఎం కేసీఆర్ సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో మురిసిపోతున్న గ్రామస్తులు



కేసీఆర్ దత్తత గ్రామం రామన్నపల్లె



కేసీఆర్ దత్తత గ్రామం దేశాయిపల్లెలో వేసిన బీటీ రోడ్డు

నాడు మద్దతిచ్చిన తంగళ్లపల్లి మండలంలోని రామన్నపల్లె, దేశాయిపల్లెలను కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత ప్రత్యేక ఉద్యమ రథసారథి కేసీఆర్ దత్తత తీసుకున్నారు. నాడు ఇచ్చిన హామీల మేరకు సీఎంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఉమ్మడి పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ రెండు గ్రామాలు నేడు సకల సౌకర్యాలతో మెరిసిపోతున్నాయి. ఇంటింటా హరిత సొబగులు అద్దుకొని మురిసిపోతున్నాయి. ఈ నెల 17న సీఎం కేసీఆర్ సిరిసిల్ల పర్యటనకు వస్తుండడంతో ప్రజలు ఆనందంలో మునిగితేలుతున్నారు. ప్రజాఆశీర్వాద సభకు కదిలివెళ్లేందుకు సిద్ధమవుతూనే అలనాటి జ్ఞాపకాలు నెమరేసుకుంటున్నారు.

**- సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 16**

ఉద్యమ నేత, ప్రస్తుతం సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక పోరాటం ఉధృతంగా సాగుతున్న సమయమది. 2006లో నాటి కాంగ్రెస్ నేత ఎం సత్యనారాయణరావు దమ్ముంటే కేసీఆర్ ఎంపీ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. దీంతో స్పందించిన కేసీఆర్ వెంటనే రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో బరిలోకి దిగారు. విజయం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పల్లెపల్లె తిరిగారు. సిరిసిల్లలో రామన్నపల్లె, దేశాయిపల్లెలో ప్రచారం చేశారు. 'కేసీఆర్‌కు సై... తెలంగాణకు జై... అంటూ ఈ రెండు పల్లెలు ఏకగ్రీవంగా కేసీఆర్, ఉద్యమ పార్టీ టీఆర్ఎస్‌కు ఓటేయాలని తీర్మానం చేశాయి. దీంతో ఆ ఊళ్లల్లోకి ఇతర పార్టీలు రావద్దంటూ బోర్డులు పెట్టడం సంచలనంగా మారింది. వీళ్ల ఉద్యమస్ఫూర్తిని మెచ్చిన కేసీఆర్ అప్పుడు రెండు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేశారు. నాడు ఉద్యమ రథసారథి, ఎంపీగా ఉన్న కేసీఆర్ మరోసారి జిల్లాకు సీఎంగా రావడం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ సభకు గ్రామాలు నుంచి వస్తామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**రామన్నపల్లెలో..**

2006లో రామన్నపల్లెలో ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతులు తమకు సాగుకు నీరు లేక గోసవుతుందని కాలువ తవ్వించాలని కోరారు. వెంటనే కాలువ తవ్వించే బాధ్యత నాది అని హామీ ఇచ్చి, తన వెంట ఉన్న హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించి వారంలో రోజుల్లో మూడు కిలోమీటర్ల కాలువ తవ్వించి వారి కష్టాలు తీర్చారు. ఇదే గ్రామంలో పిడుగుపాటుతో ఇద్దరు చనిపోగా వారి కుటుంబాలకు రూ.50వేల చొప్పున ఇద్దరికి అందజేశారు. ప్రస్తుతం ఈ గ్రామాన్ని ఆయన తనయుడు కేటీఆర్ దత్తత తీసుకున్న ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారు.

**దేశాయిపల్లెలో...**

దేశాయిపల్లెలో మొదట కేసీఆర్‌కే తమ మద్దతు అంటూ గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ ఓటు టీఆర్ఎస్‌కే అంటూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చేసిన కేసీఆర్ సారంపల్లి-దేశాయిపల్లె-మల్లాపూర్‌నుంచి ముస్తాబాద్ రోడ్ వరకు బీటీ రోడ్డు వేశారు. నీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే మంజూరు చేశారు. సారంపల్లి-దేశాయిపల్లె-మల్లాపూర్-ముస్తాబాద్ రోడ్డు వరకు 8 కిలోమీటర్ల బీటీ రోడ్డును రూ.1.15 కోట్లతో ఏర్పాటు చేశారు. 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. యాదవ గెలిచినంకా వచ్చి..మీకు దావత్ ఇస్తానని చెప్పారు. చెప్పినట్లుగానే ఎన్నికల విజయం తర్వాత మల్లాపూర్‌లోని తీగల ఏల్లమ్మ ఆలయంను దర్శించుకుని ,ప్రత్యేకంగా పూజలు చేశారు. మల్లాపూర్ ఎల్లమ్మ ఆలయ ప్రాంతంలో దేశాయిపల్లెతోపాటు పలు గ్రామాలకు ప్రత్యేకంగా విందు ఇచ్చారు.

## రామన్నపల్లె రైతులు మరవలేరు



కేసీఆర్ సార్‌ను రామన్నపల్లె రైతులు ఎప్పటికి మరవరు. నాడు ఉద్యమంలో ప్రచారానికి వచ్చిన ఆయనకు మద్దతు తెలిపినం. మా ఊరి చెరువకు నీళ్లు రావాలంటే కాలువ కావాలని అడిగినం. వెంటనే కాలువ తవ్విస్తానని చెప్పిండు.చె ప్పిన పనిని వారం రోజుల్లోనే చేసిండు. ఇప్పుడు ఏల్లమ్మ చెరువు నిండు కుండలా ఉంటున్నది. రైతులకు సాగు నీటి కష్టాలు తీరినయ్. మంత్రికేటీఆర్ సార్ సైతం దత్తత తీసుకుని, రామన్నపల్లె ను ఆదర్శంగా చేసిండ్రు. చాలా సంతోషంగా ఉన్నది. సీఎం కేసీఆర్ సభకు తప్పకుండా వెళ్త.

***- ఆత్మకూరి రంగయ్య యాదవ్, సర్పంచ్, రామన్నపల్లె***

## దత్తత తీసుకుని అభివృద్ధి చేసిండు



ఉద్యమంలో కేసీఆర్‌కు మా దేశాయిపల్లె మద్దతు ఇచ్చింది. కేసీఆర్‌కు జై కొట్టినం. ఏకగ్రీవంగా ఓటేస్తమని చెప్పినం. కేసీఆర్ సార్ దత్తత తీసుకున్నడు. సారంపల్లి నుంచి దేశాయిపల్లె , మల్లాపూర్ నుంచి ముస్తాబాద్ రోడ్డు వరకు బీటీ రోడ్డు వేసిన్రు. నీళ్ల ట్యాంకు కట్టించిన్రు. యాదవ కమ్యూనిటీకి పైసలు ఇచ్చిన్రు. అడిగినవన్ని చేసిండు. గెలిచినంకా వచ్చి విందు ఇచ్చిండు. మల్లాపూర్ ఆలయంలో తీగల ఏల్లమ్మ ఆలయంను దర్శించుకున్నారు. ఇప్పటికీ కేసీఆర్‌ను యాది చేసుకుంటం. ప్రజా ఆశీర్వాద సభ కోసం ఎదురు చూస్తున్నం.

***- మాసిపెద్ది రవీందర్‌రావు, దేశాయిపల్లె***

## బొప్పాపూర్‌లో సివిల్ సర్వెంట్ల సర్వే

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 16: ఐదు రోజుల విజ్ఞాన యాత్రలో భాగంగా సెంట్రల్ సివిల్ సర్వెంట్లు బొప్పాపూర్‌లో సర్వే చేశారు. సోమవారం గ్రామంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వివరాలు సేకరించారు. ఇక్కడ ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో వజీర్ అహ్మద్, కార్యదర్శి సంతోష్, ఉపసర్పంచ్ వంగ హేమలత, నాయకులు అశ్వాక్, బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

## వేములవాడ దవాఖానను సందర్శించిన కేంద్ర బృందం

వేములవాడ, అక్టోబర్ 16: వేములవాడ ఏరియా దవాఖానకు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల బృందం సోమవారం పరిశీలించింది. డాక్టర్ మనీశ్ శర్మ, తనుశ్రీ బక్షి, సీమ బృందం మూడు రోజులపాటు ఏరియా దవాఖానలోని 14 విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఇందులో రోగులకు అందుతున్న సేవ, వైద్యుల పనితీరు, పరిసరాల పరిశుభ్రత, పరిపాలన ఇలా విభాగాల వారీగా వారు పరిశీలించి మార్కులు కేటాయించే అవకాశం ఉంటుంది. వారి వెంట ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేశ్ రావు, వైద్యులు అనిల్ కుమార్, తిరుపతి, సంతోష్ చారి, కార్యాలయ పర్యవేక్షకులు నాగరాజు ఉన్నారు.

## ముంబాయిలో బతుకమ్మ చీరెల పంపిణీ

కోనరావుపేట, అక్టోబర్ 16 : మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన రాపెల్లి సతీశ్ ముంబాయి పట్టణంలో సాకినాక పోచమ్మ గుడి కాలనీ ప్రాంతంలోని మహిళలకు బతుకమ్మ కానుకగా చీరెలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ పండుగకు కానుకగా చీరలను అందజేయడం సంతోషకరమన్నారు. అందుకు సహకరించిన సర్పంచ్ సంతోష్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

గంభీరావుపేట, అక్టోబర్ 16: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌నాయక్, ముస్తాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానాచారి, మా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మల్లుగారి నర్సాగౌడ్, ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం



చందుర్తి : సనుగుల గ్రామంలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

చందుర్తి, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని, అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య కోరారు. సోమవారం మండలంలోని సనుగులలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ను రూపొందించారని వివరించారు. వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భూక్యా గబ్బర్‌సింగ్, ఎంపీటీసీలు పెగ్గెర్ల రమేశ్, దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, సర్పంచులు లింగంపెల్లి కరుణాకర్, భూక్యా పూల్‌సింగ్, దమ్మ ఆనందం, ఐల్నేని కమలాకర్‌రావు, రాపెల్లి గంగాధర్, కోఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, గొట్టె శంకరయ్య, గ్రామాధ్యక్షులు లింగంపల్లి రాజం, ఆకుల ఎల్లయ్య, గొల్లపల్లి పరశురాములు, సీనియర్ నేతలు బైరగోని రమేశ్, బొంత అశోక్‌రావు, హైమద్, మెరాజ్, యాస అంజయ్య, ఎగోళం గంగయ్య, పాట్ల సతీశ్, గిర్నిరాజం ఉన్నారు.

# జగజ్జననీ నమోస్తుతే..

**బ్రహ్మచారిణి అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మవారు**



వాహనంపై ఊరేగుతున్న అమ్మవారు

వేములవాడ టౌన్, అక్టోబర్ 16: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా వేములవాడ రాజన్న ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు సోమవారం రెండోరోజూ బ్రహ్మచారిణి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి, శ్రీ రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రాత్రి వేళలో పెద్దసేవపై ఉత్సవమూర్తులు పురవీధుల్లో విహరించగారు. భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్ , అక్టోబర్ 16 : శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా సోమవారం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో పోటెత్తింది. ఆర్జిత సేవల ద్వారా రాజన్నను సుమారు రూ.16 లక్షల ఆదాయం సమకూరినట్లు, రాజన్నను దాదాపు 20 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.